జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM
గురువారం 11 12 2025
సంపుటి 1 సంచిక 20
పేజీలు : 04
RNI : TGTEL/25/A4195



## విలేకరులు కావలెను

నిత్య నూతన ఒరవడితో నిజాలను నిర్భయంగా అందిస్తూ, ప్రత్యేకంగా వార్తా కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్న దశ పత్రికలో భాగమయ్యేందుకు తెలంగాణ రాష్ట్రంలోని ఆసక్తిగల అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము.

జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ ఆర్.సీ.ఇన్చార్జులు
మండల రిపోర్టర్స్ క్రైమ్ రిపోర్టర్లు

7337546647
(మీ వివరాలను వాట్సప్‌లో పంపగలరు)




### రాష్ట్రంలో హత్యలు మళ్లీ మొదలయ్యాయి: జగదీశ్ రెడ్డి

దశ, హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మళ్లీ హత్యల సంస్కృతి మొదలైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత

4



### తుంగతుర్తిలో కాంగ్రెస్ హత్యా రాజకీయాలను సహించేది లేదు

దశ, హైదరాబాద్: సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న హత్యా రాజకీయాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

4



### ఉస్మానియా యూనివర్సిటీ సమగ్ర మార్పు కోసం ₹1000 కోట్ల నిధి

'T' అంటే విశ్వాసం (ట్రస్ట్), తెలంగాణ విద్యా విజయం: ఉస్మానియా యూనివర్సిటీ సమగ్ర మార్పు కోసం ₹1000 కోట్ల నిధి మంజూరు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

4

# పోరాట తత్త్వం ఓయూ విద్యార్థులదే

- ఓయూ అభివృద్ధి నిర్ణయాల్లో విద్యార్థులు, సిబ్బంది చొరవ తీసుకోవాలి
- సీఎం రేవంత్ రెడ్డి



దశ,హైదరాబాద్:

ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.యూనివర్సిటీలో సిబ్బంది నియామకాలలో రాజకీయ జోక్యం, పైరవీలకు తావు లేదని, ఈ విషయంలో సెర్చ్ కమిటీ తుది నిర్ణయం తీసుకుంటుందని అయన స్పష్టంగా తెలిపారు. పోరాట స్ఫూర్తి కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు తమ స్వతంత్రతను కాపాడుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. యూనివర్సిటీ అభివృద్ధి నిర్ణయాల్లో విద్యార్థులు, సిబ్బంది చొరవ తీసుకోవాలన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి రూ.1000 కోట్లు మంజూరు చేశామని, విద్యాభివృద్ధి కోసం ఖర్చుకు ప్రభుత్వం ఎప్పుడూ వెనుకాడదని చెప్పారు. అంతకుముందు వేరొక కార్యక్రమంలో స్టార్టప్స్ ప్రోత్సాహకానికి రూ.1000 కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసిన ప్రకటనను గుర్తుచేస్తూ, యువ సాధికారతకు ప్రజా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మిగతా 4వ పేజీలో




# వెయ్యి కోట్లతో స్టార్టప్ ఫండ్ ఏర్పాటు

- స్టార్టప్ కంపెనీను ప్రోత్సహించడానికి ప్రభుత్వం వెయ్యి కోట్లతో స్టార్టప్ ఫండ్..
- గూగుల్ ఫర్ స్టార్టప్స్ హబ్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
- స్టార్టప్‌లను ఫుట్‌బాల్ క్రీడతో పోల్చిన సీఎం.

దశ, హైదరాబాద్ :

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. హైదరాబాద్‌లో ఏర్పాటవుతున్న స్టార్టప్ కంపెనీలు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలన్న లక్ష్యంతో పని చేయాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి కనీసం 100 స్టార్టప్ లు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నామని, అంటే కనీసం 1 బిలియన్ డాలర్ల విలువ కలిగిన కంపెనీలు ఎదగాలని, వీటిల్లో 2034 నాటికి కనీసం 10 స్టార్టప్‌లు సూపర్ 4వ పేజీలో

> స్టార్టప్ కంపెనీను ప్రోత్సహించడానికి ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయలతో స్టార్టప్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ నిధులను సద్వినియోగం చేసుకుని స్టార్టప్ కంపెనీలను ప్రారంభించడమే కాకుండా కనీసం 1 బిలియన్ డాలర్ల కంపెనీలుగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ టి-హబ్ లో ఏర్పాటు చేసిన గూగుల్ ఫర్ స్టార్టప్స్ హబ్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ప్రారంభించారు.

## సికింద్రాబాద్‌లో దారుణం..



### 13 ఏళ్ల బాలికపై 4గురు యువకులు సామూహిక అత్యాచారం

**దశ, హైదరాబాద్:** సికింద్రాబాద్‌లో దారుణం జరిగింది. 13 ఏళ్ల బాలికపై నలుగురు యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. సెల్‌ఫోన్ సిగ్నల్ ఆధారంగా పోలీసులు ఓ లాడ్జిలో బాలికతో ఉన్న నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల్లో ఇద్దరి వయస్సు 19 ఏళ్ల చొప్పున, మరో ఇద్దరి వయస్సు 17 ఏళ్ల చొప్పున ఉందని తెలిపారు.సంగారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన బాలిక ఈ నెల 4వ తేదీన అదృశ్యమైంది. దాంతో తమ కూతురు (13) కనిపించడం లేదని బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా బాలిక సికింద్రాబాద్ పరిధిలోని లాడ్జిలో ఉన్నట్లు గుర్తించారు. అక్కడికి వెళ్లి నిందితులను అరెస్ట్ చేశారు.బాలిక ఈ నెల 8న సికింద్రాబాద్ బస్టాండ్ పరిసరాల్లో సంచరిస్తుండగా.. నిందితులు ఆమెకు మాయమాటలు చెప్పి లాడ్జికి తీసుకెళ్లారు. అక్కడ సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. పోలీసుల ప్రాథమిక విచారణలో ఈ విషయం వెల్లడైంది. నిందితులపై పోక్సో కేసు నమోదుచేసినట్లు పోలీసుల తెలిపారు.



# తెలంగాణపై చలి పంజా .. గజ గజా

- వణుకిపోతోన్న రాష్ట్రం..
- ఈ నెల 16 వరకు రాష్ట్రంలో తీవ్ర చలి .. వాతావరణ శాఖ

**దశ, హైదరాబాద్ :**: తెలంగాణపై చలి పంజా విసురుతోంది. దీంతో రాష్ట్రమంతా గజ గజా వణుకిపోతోంది. ఈ నెల 16 వరకు రాష్ట్రంలో తీవ్ర చలి వాతావరణం ఉండనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. రాత్రి, ఉదయం ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోనున్నాయి. దీని ప్రభావం రాబోయే రోజుల్లో మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఉదయం వేళల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 6 నుండి 9 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉంది. సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్‌కు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అంచనా. ప్రత్యేకించి డిసెంబర్ 10, 11, 12, 13 తేదీల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం మిగతా 4వ పేజీలో

# అన్నీ సేవలన్నీ గ్రేటర్ నుంచే...

- జనన మరియు మరణ ధృవీకరణ పత్రాలు, వాణిజ్య లైసెన్స్‌తో పాటుగా మరిన్ని...



**దశ, హైదరాబాద్:** ఇటీవల జీహెచ్ఎంసీలో విలీనం అయిన 27 మున్సిపాలిటీలు అందించే అన్ని సేవలను శనివారం నుండి కార్పొరేషన్ చూసుకుంటుంది. ఇందులో భవన నిర్మాణ అనుమతులు, జనన 4లో..




## 4,235 పంచాయతీలకు మరికాసేపట్లో..

# తొలి విడత పోలింగ్

- 189 మండలాలు, 4,235 జీపీలకు పోలింగ్

**దశ, హైదరాబాద్:**తెలంగాణలో పంచాయతీ ఎన్నికలు మూడు విడతలుగా జరుగుతున్న విషయం తెలిసిందే. తొలి విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం గడువు మంగళవారం సాయంత్రం 6 గంటలకు ముగిసింది. గత కొద్ది రోజులుగా పంచాయతీల్లో ప్రచారాన్ని హోరెత్తించిన నేతలు సైలెంట్ అయ్యారు. 11వ తేదీన తొలి విడత పోలింగ్ జరగనుండటంతో, ఈ రెండు రోజులు ఓటర్లను ప్రలోభపెట్టే వ్యూహాలకు పదును పెట్టే అవకాశం ఉంది. తమ అభ్యర్థుల గెలుపుకు వారి మద్దతుదారులు ఈ దిశగా ఇప్పటికే గ్రామాల్లో చర్చలు పెడుతున్నారు. గురువారం జరగనున్న పోలింగ్‌కు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మొదటి విడతలో మొత్తం 189 మండలాలు, 4,235 గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరగనుంది. ఎల్లుండి ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ పోలింగ్ కొనసాగుతుంది. ఈ పోలింగ్ ప్రక్రియ కోసం 37,562 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.4,235 పంచాయతీల్లో తొలి విడత పోలింగ్ జరగనుంది. ఇందులో మొత్తం 56 లక్షల 19 వేల 430 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో పురుష ఓటర్లు 27 లక్షల 41 వేల 70 మంది; మహిళా ఓటర్లు 28 లక్షల 78 వేల 159 మంది; ఇతర ఓటర్లు 201 మంది తమ మిగతా 4లో


# న్యాయమే గెలిచింది...

- తప్పుడు ఆరోపణలు ఇకనైనా మానుకోవాలి.
- బిజెపి జిల్లా నాయకుడు సామ రంగారెడ్డి కి వ్యాపారవేత్త సామ ప్రభాకర్ రెడ్డి హితవు .



దశ, పెద్ద అంబర్‌పేట: తనపై తప్పుడు ఆరోపణలతో కేసు పెట్టిన జిల్లా బిజెపి నాయకులు ఇకనైనా సరైన విధంగా నడుచుకోవాలని పెద్ద అంబర్పేట చెందిన ప్రముఖ వ్యాపారవేత సామ ప్రభాకర్ రెడ్డి వివరించారు. బుధవారం పెద్ద అంబర్పేట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2016 సంవత్సరంలో నాయిమ్ పేరుతో తాను డబ్బులు వసూలు చేసినట్లుగా జిల్లా బిజెపి నాయకుడు సామా రంగారెడ్డి హయత్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తొమ్మిది సంవత్సరాల అనంతరం కోర్టులో కేసు నడుస్తుందని న్యాయస్థానం నిజా నిజాలు తెలుసుకొని బుధవారం సదరు కేసును సరైన ఈ విధంగా నిరాధారమైన ఆరోపణలు ఉన్నాయంటూ ఇతర విచారణ అనంతరం కొట్టివేశారన్నారు. అంతకుముందు మిగతా 4వ పేజీలో

## పోలింగ్ సిబ్బందికి సౌకర్యాలు కల్పించాలి



జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

దశ, కొమురం భీం ఆసిఫాబాద్: పంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని 4వ పేజీలో

జ్వాల
దశ
నిజం.. నిర్భయంగా..

02
గురువారం
11-12-2025
WWW.DASHANEWS.COM



## ఆశీర్వదించి ఆదరించండి అభివృద్ధి చేస్తా

❖ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గడ్డం నతనీయులు

**దశ, ములకలపల్లి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గడ్డం నతనేయులు ఆదరించి గెలిపించండి అభివృద్ధి చేస్తాం అంటూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. జగన్నాధపురం బుధవారం నరసాపురం లో 11,12 వార్డుల్లో ఆయన పార్టీ నాయకులతో కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఓటర్లను ఆయన కలుస్తూ ఆప్యాయతగా పలకరిస్తూ గతంలో ఐదు సంవత్సరాలలో తన సతీమణి గడ్డం భవాని సర్పంచ్‌గా ఉండి ఎన్నో అభివృద్ధి పనులు ప్రజలకు అనేక అభివృద్ధి పనులుఅనేక సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేశారని తెలిపారు. రాష్ట్రంలోనే దేశంలోనే అభివృద్ధిలోనే జగన్నాధపురం పంచాయతీని రాష్ట్రంలోనే దేశం గర్వించే విధంగానెంబర్ వన్ స్థానానికి ఉత్తమ గ్రామపంచాయతీ గా జల శక్తిఅవార్డు దక్కిందని కేంద్ర ప్రభుత్వం ద్వారారాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగిందని గుర్తుచేశారు. కాబట్టి గ్రామ ప్రజలు ఆలోచించి ఓటు వేసి గెలిపించాలని అన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి



❖ కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి
❖ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ సుధీర్

**దశ, నడిగూడెం:** గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి కోసం సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన దున్న శ్రీనివాసు లను గెలిపించాలని కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ అన్నారు. బుధవారం నడిగూడెం గ్రామం లో ఎన్నికల ప్రచారం కార్యక్రమం లో ఆమె పాల్గొని మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి పర్యటన: విద్యార్థి సంఘాల నాయకుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం!



**దశ ఓయూ:** తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) పర్యటన సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఓయూ విద్యార్థి సంఘాలు గా తీవ్రంగా ఖండించారు. ఎలాంటి నిర్బంధాలు లేకుండా ఓయూలో పర్యటిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినప్పటికీ, ఈరోజు ఆయన ఓయూలోకి అడుగుపెట్టే ముందు విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయించడం చూస్తే, వారి మానసిక పరిస్థితి ఏంటో స్పష్టంగా అర్థమవుతోంది. నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నాం. నైతికంగా, ముఖ్యమంత్రి ఈరోజు ఇచ్చిన హామీలు కేవలం మా విద్యార్థి సంఘాల నిరంతర పోరాటం మరియు పర్యటన ఫలితంగా ఏర్పడిన ఒత్తిడి వల్లే అని తెలియజేస్తున్నాం.

**అక్రమంగా అరెస్టు చేయబడిన నాయకుల వివరాలు:**
ఓయూ క్యాంపస్‌లో శాంతియుతంగా తమ నిరసనను వ్యక్తం చేయాలనుకున్న కింది విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేసి, ఓయూ పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు:
మాదాసు రాహుల్ రావు (మాల స్టూడెంట్ జేఏసీ చైర్మన్)
నామ సైదులు (అంసా ఓయూ అధ్యక్షుడు)
జంగయ్య (బీఆర్ఎస్వీ నాయకులు)
జీడీ అనిల్ (బీఆర్ఎస్వీ నాయకులు)
మిథున్ ప్రసాద్ (బీఆర్ఎస్వీ నాయకులు)
ధ్రువన్ (ఏబీవీపీ నాయకులు)

# విటమిన్ ఇ మనకు ఎందుకు అవసరం..?
# రోజుకు ఎంత కావాలి..? వేటిని తినాలి..?

**దశ, హైదరాబాద్:** ;విటమిన్లు అనగానే చాలా మంది ఎ, బి, సి, డి విటమిన్లను గుర్తుకు తెచ్చుకుంటారు. కానీ ఇవే కాదు, ఇంకా అనేక విటమిన్లు మనకు కావల్సి ఉంటాయి. వాటిల్లో విటమిన్ ఇ కూడా ఒకటి. ఎ, డి విటమినల్లాగే విటమిన్ ఇ కూడా కొవ్వుల్లో కరుగుతుంది.



**విటమిన్ ఇ మనకు ఎందుకు అవసరం..?**
విటమిన్లు అనగానే చాలా మంది ఎ, బి, సి, డి విటమిన్లను గుర్తుకు తెచ్చుకుంటారు. కానీ ఇవే కాదు, ఇంకా అనేక విటమిన్లు మనకు కావల్సి ఉంటాయి. వాటిల్లో విటమిన్ ఇ కూడా ఒకటి. ఎ, డి విటమినల్లాగే విటమిన్ ఇ కూడా కొవ్వుల్లో కరుగుతుంది. కనుక విటమిన్ ఇ మన శరీరానికి లభించాలంటే శరీరంలో తగినంత కొవ్వు ఉండాలి. లేదా కొవ్వు పదార్థాలతో కలిపి దీన్ని తీసుకోవాల్సి ఉంటుంది. దీని వల్ల విటమిన్ ఇ ని శరీరం సులభంగా శోషించుకుంటుంది. ఇక విటమిన్ ఇ వాస్తవానికి విటమినే అయినప్పటికీ ఇది యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది.

కనుక మనకు ఇది రెండు విధాలుగా లాభాలను అందిస్తుంది. ఓ వైపు విటమిన్ ఇ గా పనిచేస్తూనే మరోవైపు యాంటీ ఆక్సిడెంట్ ప్రయోజనాలను అందిస్తుంది. ఇక విటమిన్ ఇ వల్ల మన శరీరం అనేక జీవక్రియలను సక్రమంగా నిర్వహిస్తుంది. అలాగే ఇది లోపిస్తే పలు లక్షణాలు, సంకేతాలను మన శరీరం తెలియజేస్తుంది.

**అనేక అవసరాలకు..**
విటమిన్ ఇ మనకు చాలా స్వల్ప మోతాదులో అవసరం అవుతుంది. కానీ ఇది అనేక రకాల పనులను నిర్వర్తిస్తుంది. విటమిన్ ఇ వల్ల వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా వృద్ధాప్యంలో వచ్చే మతిమరుపు లేదా అల్జీమర్స్ రాకుండా ఉండాలంటే విటమిన్ ఇ ఉండే ఆహారాలను రోజూ తినాలి.


విటమిన్ ఇ వల్ల మూత్ర పిండాల పనితీరు మెరుగుపడుతుంది.గుండెఆరోగ్యంగా ఉంటుంది. రక్త నాళాల్లో కొవ్వు గడ్డ కట్టకుండా ఉంటుంది. దీంతో హార్ట్ ఎటాక్‌లు రాకుండా నివారించవచ్చు. అలాగే మెదడు పనితీరుకు, మెదడు యాక్టివ్‌గా ఉండేందుకు, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరిగేందుకు, చర్మాన్ని సంరక్షించేందుకు, పురుషుల్లో ఉండే నపుంసకత్వ సమస్యను తగ్గించేందుకు, శిరోజాలను ఆరోగ్యంగా ఉంచేందుకు కూడా విటమిన్ ఇ మనకు సహాయం చేస్తుంది.

**విటమిన్ ఇ లోపిస్తే..**
విటమిన్ ఇలోపిస్తేమెదడుపనితీరుమందగిస్తుంది. మతిమరుపు పెరుగుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి తగ్గుతాయి. యాక్టివ్‌గా ఉండలేరు. చురుకుదనం పోతుంది. ఆలోచనా శక్తి సన్నగిల్లుతుంది. చర్మం పొడిగా మారుతుంది. ఇన్‌ఫెక్షన్లు, దురదలు వస్తాయి. శిరోజాలు చిట్లిపోయి అందవిహీనంగా మారుతాయి. నాడీ మండల వ్యవస్థ పనితీరు తగ్గిపోతుంది. నాడులు లేదా కండరాల నొప్పులు తరచూ వస్తుంటాయి. కొందరికి నీరసంగా ఉండి బలహీనంగా మారుతారు. చిన్న పని చేసినా అలసిపోతారు. కొందరికి గుండె కండరాలపై భారం పడి హార్ట్ ఎటాక్ వచ్చే చాన్స్ ఉంటుంది. కండరాలు క్షీణిస్తాయి. చిన్నారులు అయితే చదువుల్లో వెనుకబడతారు. కొందరికి కంటి చూపు మందగిస్తుంది. రాత్రి పూట రేచీకటి వచ్చే అవకాశాలు ఉంటాయి.

**ఎంత అవసరం, ఏమేం తినాలి..?**
విటమిన్ ఇ వయస్సును బట్టి రోజుకు అవసరం అయ్యే పరిమాణం మారుతుంది. అప్పుడే పుట్టిన శిశువుల నుంచి 6 నెలల వయస్సు ఉన్నవారికి రోజుకు 3 మిల్లీగ్రాముల విటమిన్ ఇ అవసరం అవుతుంది. అలాగే 6 నుంచి 12 నెలల వయస్సు ఉంటే. 4 మిల్లీగ్రాములు, 1 నుంచి 3 ఏళ్ల లోపు వారికి 6 మిల్లీగ్రాములు, 4 నుంచి 10 ఏళ్ల వయస్సు వారికి 7 మిల్లీగ్రాములు, ఆ పైన వయస్సు ఉండే వారికి రోజుకు 10 మిల్లీగ్రాముల మేర విటమిన్ ఇ అవసరం అవుతుంది. ఇక విటమిన్ ఇ లోపం ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు మందులను వాడుకోవచ్చు.అలాగేపలు ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలు, గుమ్మడి విత్తనాలు, బాదంపప్పు, జీడిపప్పు, పిస్తా, వాల్ నట్స్, పల్లీలు, సోయాబీన్స్, పాలకూర, బ్రోకలీ వంటి ఆహారాలను తింటుంటే విటమిన్ ఇ అధికంగా లభిస్తుంది. దీంతో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## నగరంలో వరుస హత్యలు

❖ భయభ్రాంతలకు గురవుతున్న ప్రజలు



**దశ, హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలో మరో యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. పాతబస్తీలోని కామాటిపుర పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. నగరంలో ఇటీవల వరుస హత్యలు కలకలం రేపుతున్నాయి. ఇటీవల రెయిన్ బజార్‌లో ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిని దుండగులు హత్య చేశారు. సోమవారం ఉదయం రియల్టర్‌పై కొందరు కాల్పులు జరిపి, కత్తులతో పొడిచి చంపారు. మంగళవారం రాత్రి యువకుడిని వెంబడించి, నడిరోడ్డుపై కత్తులతో నరికి హత మార్చారు. కామాటిపుర పీఎస్ పరిధిలోని దేవి బాగ్ వద్ద అరవింద్ ఘోస్లే(30) అనే యువకుడిని హత్య చేశారు. వివరాల్లోకి వెళితే నందిముస్లెగూడకు చెందిన అరవింద్ బోస్లే ఓ బియ్యం దుకాణంలో పనిచేసేవాడు. పనులు ముగించుకొని మంగళవారం రాత్రి 11 గంటల సమయంలో బైక్‌పై ఇంటికి బయలుదేరాడు. దేవీబాగ్ వద్దకు రాగానే దుండగులు అతడిని వెంబడించి కత్తులతో దాడిచేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి కి తరలించారు. వివాహేతర సంబంధంతోనే హత్య జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.



## యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి స్వామి వారి జోడు సేవలో ఈఓ వెంకట్రావు..

**దశ,యాదగిరిగుట్ట:** ప్రధాన కార్యాలయంలో ఆలయ ఈవో అనువంశిక ధర్మకర్త కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు..సమావేశంలో ప్రచార రథం నిర్వహణ, ప్రయాణ ప్రణాళికలపై సమగ్రంగా సమీక్షించారు.ప్రచార రథం కార్యక్రమాన్ని తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ముఖ్య ప్రాంతాలకు కూడా విస్తరించాలని నిర్ణయించబడినది. ఈ సందర్భంగా ప్రచార రథం భక్తులకు స్వామివారి చరిత్ర, మహిమలు, దేవస్థాన అభివృద్ధి మరియు రాబోయే ప్రాంతాలకు ప్రచార రథం చేరుకొని స్థానిక భక్తులకు స్వామివారి సన్నిధిని చేరువ చేయడం కోసం ప్రత్యేకంగా స్వామివారి కళ్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులకు ఈ కార్యక్రమాలు అత్యంత పవిత్రమైనవిగా, ఆధ్యాత్మికంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

కొత్తగా ప్రారంభించిన అన్నదాన కేంద్రం భక్తులకు ఇబ్బందులు లేకుండా అత్యుత్తమంగా పనిచేయాలని కార్యనిర్వహణాధికారి అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీ, పండుగ రోజులలో ప్రత్యేక ఏర్పాట్లు, ఆహార నాణ్యత, పరిశుభ్రత, సేవకుల నియామకం వంటి అంశాలపై సమగ్ర చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా సమయపాలనతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. డౌన్‌హిల్స్ ప్రాంతం, అన్నదాన ప్రాంగణం, పుష్కరిణి, కళ్యాణకట్టా వంటి భక్తులు అధికంగా చేరుకునే ప్రాంతాలలో భద్రతా చర్యలను మరింత కఠినతరం చేయాలని భద్రతా




విభాగానికి ఆదేశించారు. ఈఓ వెంకట్రావు జోడు సేవకు హాజరై, భక్తులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. భక్తుల అభిరుచి, భక్తిశ్రద్ధను అభినందిస్తూ దేవస్థాన సేవల మరింత అభివృద్ధికి కట్టుబడి తెలిపారు.

**యాదాద్రి కొండ పై శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం..**
దశ,యాదగిరిగుట్ట :శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి నిత్యకళ్యాణం కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా ఆలయ అర్చకులు నిర్వహించారు నిత్య కళ్యాణం తిలకించేందుకు వివిధ రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## టీ-హబ్‌లో 'గూగుల్ ఫర్ స్టార్టప్' హబ్ ప్రారంభం

**దశ, హైదరాబాద్:** తెలంగాణలోని స్టార్టప్‌లకు రాష్ట్రప్రభుత్వం భారీ ప్రోత్సాహాన్ని ప్రకటించింది. స్టార్టప్‌ల అభివృద్ధి కోసం రూ.1,000 కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ నిధిని సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తులో గూగుల్ వంటి పెద్ద సంస్థలుగా ఎదగాలని ఆయన స్టార్టప్‌లకు పిలుపునిచ్చారు.బుధవారం హైదరాబాద్‌లోని టీహబ్‌లో ఏర్పాటు చేసిన 'గూగుల్ ఫర్ స్టార్టప్' హబ్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో స్టార్టప్‌ల వృద్ధికి అనువైన వాతావరణాన్ని కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. "1998లో ఇద్దరు స్నేహితులు కాలిఫోర్నియాలోని ఓ గ్యారేజ్‌లో ప్రారంభించిన స్టార్టప్, ఈరోజు ప్రపంచ దిగ్గజం గూగుల్‌గా నిలిచింది. అదే స్ఫూర్తితో మన స్టార్టప్‌లు కూడా ఎదగాలి" అని ఆయన అన్నారు.ప్రొడక్ట్ ఆధారిత, వినూత్నమైన స్టార్టప్‌లపై యువత దృష్టి సారించాలని సీఎం సూచించారు. గూగుల్, యాపిల్, అమెజాన్ వంటి సంస్థలు 20 ఏళ్ల క్రితం చిన్న స్టార్టప్‌లుగా




మొదలై ఇప్పుడు బిలియన్ డాలర్ల కంపెనీలుగా మారాయని గుర్తుచేశారు. "హైదరాబాద్ కేవలం స్టార్టప్ హబ్‌గా మిగిలిపోకూడదు. ఇక్కడి నుంచి కనీసం 100 స్టార్టప్‌లు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు.2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్యంలో స్టార్టప్‌లు కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఈ హబ్ ఏర్పాటుతో రాష్ట్రంలో ఆవిష్కరణల వాతావరణం మరింత బలపడుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ సంయుక్తంగా ఏఐ ఆధారిత స్టార్టప్‌లకు ప్రోత్సాహం, ప్రతిభను వెలికితీయడం, అంతర్జాతీయ మార్కెట్లకు అనుసంధానం చేయడం వంటి అంశాలపై పనిచేయనున్నాయి.



విశాఖపట్నంలో జరిగిన 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ క్యాడెట్ బాలికల జట్టు కాంస్య పతకాన్ని గెలుచుకోవడం ద్వారా ఒక అద్భుతమైన మైలురాయిని సాధించింది, వారి అసాధారణ ప్రతిభ మరియు అంకితభావాన్ని ప్రదర్శించింది. క్రీడాకారిణిలను పలువురు అభినందించారు . ప్రతీక (కెప్టెన్), సరాబు.తన్వి(గోల్ కీపర్), రిషిక రెడ్డి , జోహన , హర్షిణి , మోక్షిత , తన్వి కారెన్వాల్ , అనీషక , తన్వి లున్నారు. మన్సూరాబాద్ ఇద్దరు చిన్నారులు ఉండడం మాకు చాలా సంతోషంగా వుందని మన్సూరాబాద్ డివిజన్ బీజేపీ నాయకులు మొరిశెట్టి సంతోష్ కుమార్ అన్నారు.
-(దశ, మన్సూరాబాద్ )



## మల్లికార్జున స్వామి ఆలయంలో అగ్నిప్రమాదం

❖ ప్రమాదంలో కాలిపోయిన మల్లన్న స్వామి ప్రతిమలు,పీటలు ❖ ప్రమాదవశత్తు జరిగిందా?ఆకతాయిలపనా?

**దశ ఎల్లారెడ్డిపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట – సింగారం అటవీ గ్రామాల మధ్య వెలసిన బండారు దేవుడు శ్రీ దొంతురాల మల్లికార్జున స్వామి ఆలయంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. అక్కడి భక్తులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డిపేటకు చెందిన భక్తులు బుధవారం 12 గంటల ప్రాంతంలో స్వామి ఆలయంలో పట్నాలు వేయడానికి భక్తులు వెళ్లారు. అక్కడికి వెళ్లి దేవుని ఆలయం తలుపులు తీసేసరికి మల్లికార్జున స్వామి ఆలయంలో ఉన్న స్వామివారి ప్రతిమలతో కూడిన పీటలు అంటుకొని ఉన్నాయన్నారు. ఇది ఇలా జరగడం ఎల్లారెడ్డిపేట గ్రామ యాదవ కులానికి విచారకరంగా మారింది.. ఇది అగ్నికి ఆహుతి అయ్యిందా? లేదా ఎవరైనా ఆకతాయిలాపన అని ఇంకా తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా గుట్ట కింద కొందరు ఆకతాయిలు అక్కడ మద్యం సేవించినట్లుగా మద్యం బాటిల్, వాటర్ బాటిల్స్ ఆనవాళ్లు ఉన్నట్లు భక్తులు తెలిపారు. ఏది ఏమైనా ఇలా మల్లికార్జున స్వామి ఆలయంలో దేవునికి సంబంధించిన పీటలు అగ్నికి ఆహుతి కావడం పట్ల యాదవ కులస్తులు తీవ్రవేదన వ్యక్తం చేశారు. ఇలా ఎన్నడు కూడా జరగలేదని ఈ సంఘటనపై స్థానిక పోలీసులు విచారణ చేయాలని యాదవ కులస్తులు, భక్తులు కోరుతున్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ సమగ్ర మార్పు కోసం ₹1000 కోట్ల
# నిధి మంజూరు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**దశ ఓయూ:** 'T' అంటే విశ్వాసం (ట్రస్ట్), తెలంగాణ విద్యా విజయం: ఉస్మానియా యూనివర్సిటీ సమగ్ర మార్పు కోసం ₹1000 కోట్ల నిధి మంజూరు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా విశ్వవిద్యాలయం: ఉస్మానియా విద్యార్థులలే ప్రపంచాన్ని నడిపేలా ఎదగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. వేలాది మంది విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులతో కిక్కిరిసిన ఓయూ ఆర్ట్స్ కళాశాల ముందు ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించిన ఆయన ప్రసంగించారు. తాను ఇచ్చిన మాట ప్రకారం ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 1000 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి ఈ గడ్డపై అడుగు పెట్టానని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతం నుంచి, అత్యంత వెనకబడిన ప్రాంతాం నుంచి వచ్చిన వ్యక్తిగా పేదరికరం, పేదల ఎదుగుదలకు ఏం చేయాలనే విషయమై తనకు స్పష్టమైన అవగాహన ఉందన్న ఆయన.... ఉస్మానియా విశ్వవిద్యాలయ అభివృద్ధికి కేటాయించిన నిధులు డబ్బుగా కాకుండా పెట్టుబడిగా చూస్తున్నానని అన్నారు. డబ్బులు ఉన్నవాళ్లు అంతర్జాతీయ యూనివర్సిటీల్లో చదువుకుంటారని.... మన పిల్లలు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అధునాతన, నైపుణ్యాలతో కూడిన విద్యను అభ్యసించాలన్నదే తన అభిమతమని పునరుద్ఘాటించారు.



అందుకే రూ. 1000 కోట్లతో ఉస్మానియా యూనివర్సిటీని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని సంకల్పించామని వెల్లడించారు. ఉస్మానియా విశ్వవిద్యాయానికి వెళ్తుంటే తనకు కొంతమంది ఎందుకు ధైర్యం చేస్తున్నావని అడిగారని.... ఓయూకు వెళ్లాలంటే ధైర్యం అవసరం లేదని.... గుండెల నిండా నింపుకున్న అభిమానం ఉంటే చాలని గుర్తు చేశారు. తెలంగాణ గడ్డకు ఓ చైతన్యం, పౌరుషం ఉందని.... ఆధిపత్యం చెలాయించాలని చూసిన ప్రతీసారి తెలంగాణలో తిరుగుబాటు మొదలైన విషయాన్ని వివరించారు. పీవీ నర్సింహా రావు, జైపాల్ రెడ్డి, జార్జ్ రెడ్డి, గద్దర్ లాంటి గొప్ప వ్యక్తులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీద్న రేవంత్... భవిష్యత్తులో మరింత మంది దేశానికి, ప్రపంచాన్ని నడిపే నాయకత్వం రావాలని పిలుపునిచ్చారు. తనకు విదేశీ భాష రాకపోయినా.... పేదవాడి మనసు తెలిసిన వాడిగా పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తానన్నారు. ఆస్తులు, భూములు లేకపోవటం వెనకబాటుతనం కాదని... చదువు లేకపోవటం వెనుకబాటు తనమని గుర్తు చేశారు. విద్య ఒక్కటే అభివృద్ధికి, వెనకబాటు తనం నిర్మూలనకు ఉపయోగపడుతుందని గుర్తు చేశారు. యూనివర్శిటీల్లో బోధన, బోధనేతర ఉద్యోగాలను భర్తీ చేసేందుకు కమిటీని నియమించామని..అందులో ప్రభుత్వం తలదూర్చదని స్పష్టం చేశారు. ఎలాంటి పైరవీలకు తావులేకుండా ఉద్యోగ నియామకాలు జరగాలని ఆకాంక్షించారు. ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణకు గుండెకాయగా అభివర్ణించిన ముఖ్యమంత్రి.. ఓయూను కాపాడుకోవాలన్నారు. పిల్లల భవిష్యత్ ను ఉన్నతంగా తీర్చిదిద్దే కమిట్ మెంట్ ఉన్న వారిని ఉద్యోగాల్లోకి తీసుకోవాలని వీసీల కు దిశానిర్దేశం చేశారు. విద్యార్థులు రాజకీయ పార్టీల ఉచ్చులో పడకుండా.... నిబద్ధతతో నిరంతరం కష్టపడి ఫలితం సాధించాలని హితవు పలికారు.

అంతకు ముందు ప్రారంభోపన్యాసం చేసిన ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం మాట్లాడుతూ.... వెయ్యికోట్ల నిధులతో ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చారని కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలోని 'T' అక్షరం 'ట్రస్ట్' (విశ్వాసం) ను సూచిస్తుందని, ఇది ఇటీవల జరిగిన 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్ సమ్మిట్'లో లక్షల కోట్ల పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించడానికి దోహదపడిన విషయాన్ని గుర్తు చేశారు. 'T' అక్షరం తెలంగాణలోని విద్యాభివృద్ధికి కూడా చిహ్నమని అన్నారు. తెలంగాణ అన్ని స్థాయిలలో విద్యలో తిరుగులేని నంబర్ వన్ రాష్ట్రంగా మారడానికి వేగవంతమైన మార్గంలో ఉందని ఆయన అభివర్ణించారు. రానున్న చరిత్రలో ముఖ్యమంత్రి సభ ఓ చారిత్రక సందర్భంగా నిలిచిపోతుందన్న ప్రొఫెసర్ కుమార్... ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉన్నంత వరకు రేవంత్ రెడ్డి ని గుర్తు పెట్టుకుందని అన్నారు.

అంతకు ముందు స్వాగతోపన్యాసం చేసిన ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కి ప్రభుత్వరంగంలో విద్యాభివృద్ధి పట్ల అపారమైన ప్రేమ ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రాకతో ఓయూలోని సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఆకాంక్షించారు.

ముఖ్యమంత్రి రాకకు ముందే.....ఓయూ అభివృద్ధిపై పలు కన్సల్టెన్సీలు పలు అభివృద్ధి నమూనాలను ఆవిష్కరించారు. ARCOP PVT LTD, MA Architects Pvt Ltd, SKIL అండ్ అసోసియేట్స్ బై హార్ట్‌ఫుల్‌నెస్ ప్రతినిధులతో సహా, భవిష్యత్తు కోసం అద్భుతమైన, వివరణాత్మక బ్లూప్రింట్‌ను సమర్పించారు. ప్రతిపాదిత మాస్టర్ ప్లాన్‌లో అత్యాధునిక సౌకర్యాలు ఉన్నాయి: కొత్త అకడమిక్ బ్లాక్, పరిశోధన మరియు అభివృద్ధి బ్లాక్, కొత్త బాలుర మరియు బాలికల హాస్టళ్లు, బహుళార్థసాధక క్రీడా కేంద్రం, సమీకృత గ్రంథాలయం, కొత్త ఆరోగ్య కేంద్రం, జీవ వైవిధ్య ఉద్యానవనం, కన్వెన్షన్ సెంటర్, మరియు సైకిల్ ట్రాక్‌లు, పాదచారుల నడక మార్గాలతో కూడిన విస్తృత రహదారి నెట్‌వర్క్ ను విజువల్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు.

ఈ చారిత్రక కార్యక్రమానికి ముఖ్యమంత్రి సలహాదారు కె. కేశవ రావు, మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ ఎం. కోదండ రామ్, ఎ.వి.ఎన్. రెడ్డి, అద్దంకి దయాకర్, హైదరాబాద్ మేయర్ జి. విజయలక్ష్మి, డుప్యూటీ మేయర్ ఎం. శ్రీలత శోభన్ రెడ్డి, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఎ. శ్రీదేవసేన ఐఏఎస్, ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి, వీసీ ఓఎస్‌డీ ప్రొఫెసర్ ఎస్. జితేంద్ర కుమార్ నాయక్, యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ బి. లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన ఉరికి సేవ చేయడమే నా లక్ష్యం

❖ నిత్యం పోరాటంలో తనదైన పాత్ర
❖ పుట్టిన ఊరు కన్న తల్లితో సమానం
❖ గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో సేవలు
❖ సర్పంచ్ గా గెలవగానే గ్రామ సమస్యలపై దృష్టి
❖ మండలంలోనే ఆదర్శ గ్రామంగా గుండంరాజుపల్లి గ్రామం అభివృద్ధిలో ముందుకు గునిగంటి కమలాకర్ గౌడ్



**దశ, మహబూబాబాద్:** విద్యార్థి ఉద్యమాలలో తనకంటూ గుర్తింపు,రాజకీయాలలో వడుదొడుకులను తట్టుకొని,ప్రస్తుత రాజకీయాలలో తనకంటూ ఓ ముద్రను వేసుకున్న కాంగ్రెస్ నాయకులు,డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుణిగంటి కమలాకర్,మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలం గుండంరాజుపల్లి గ్రామానికి చెందిన నివాసి,తాను పుట్టిన ఉరికి సేవ చేయాలని తపనతో ప్రస్తుతం జరుగుతున్న స్థానిక పంచాయితీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచ్ పదవికి పోటీ చేసారు,ఇంటింటికీ ప్రచారం చేస్తూ తాను సర్పంచ్ గా గెలిచిన తరువాత గ్రామానికి చేయబోయే అభివృద్ధి పనులను,గ్రామ ప్రజలకు,తెలియపరుస్తూతనకు ఓటు వేయాలని అభ్యర్థిస్తూగ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానని తెలియ పరుస్తున్నారు.

**మండల ఏర్పాటు సాధనలో తనదైన పాత్ర**

తెలంగాణ రాష్ట్రంలో నూతన మండలాల ఏర్పాటులో భాగంగా దాశరథి చిన్న గూడూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని మొదటగా పోరాటం చేసిన వ్యక్తి గునిగంటి కమలాకర్ పోరాటాల ఫలితంగా చిన్న గూడూరు మండలం ఏర్పాటులో తనదైన పాత్ర పోషించారు.

**ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ గెలుపుకై నిరంతరం కృషి**

హస్తం పార్టీలో దాదాపుగా 10 సంవత్సరాలుగా డోర్నకల్ శాసన సభ్యులు, డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్ గెలుపు కై కృషి చేసి, నిరంతరం ప్రజల్లో ఉంటూ డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గా ఎమ్మెల్యే నమ్మిన బంటుగా కోనసాగుతున్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చిన జార్జిరెడ్డి PDSU నేతలు




**దశ, ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీ పర్యటనలో భాగంగా ఆర్ట్స్ కాలేజ్ కి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి కి జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఓయూ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. సుమంత్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్,ఓయూ అధ్యక్షులు కె.స్వాతి లు మాట్లాడుతూ ఓయూ అభివృద్ధి కి రూ. 1000 కోట్లు నిధులపై జీ.ఓ విడుదల చేయడం పట్ల, టీచింగ్ పోస్టులు భర్తీ ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలను అధ్యయనం చేసి జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ స్టూడెంట్ ఎజెండాను రూపొందించిందని ఆ ఎజెండా అమలుకు ప్రభుత్వం కృషి చేయాలని, ఓయూ విద్యార్థుల అభివృధి, సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కి ఇచ్చిన వినతి పత్రం లోని ప్రధాన అంశాలు: ఓయూ విద్యార్థులకు ఉచిత మెస్ వసతి కల్పించాలి. మెస్ డిపాజిట్ల పేరుతో ఫీజుల వసూలు చేసే పద్ధతిని రద్దు చేయాలి. ఓయు విద్యార్థులకు ఉచిత హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలి.

ఓయు రీసెర్చ్ స్కాలర్స్ కు, స్టూడెంట్స్ కు రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రతి నెల ఫెలోషిప్ ఇవ్వాలి. ఓయూ విద్యార్థుల స్కాలర్షిప్ పెంచాలి యూనివర్సిటీలో పెంచిన కోర్సు ఫీజులు, ఎగ్జామినేషన్ ఫీజులు తగ్గించాలి. ఓయూ లోని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులరైజ్ చేయాలి. డబుల్ పీ.జీ విద్యార్థులకు కూడా ఫీజు రీయింబర్స్మెంట్ అందించాలి. పెంచిన ఫీజులు తగ్గించాలి. ఓయు లో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించాలి. ఓయూ లో రద్దు చేసిన 2017, 2018 పి.ఎచ్.డి అడ్మిషన్లను పునరుద్ధరించాలి. వారి థీసెస్ సబ్మిషన్ కోసం వన్ టైమ్ చాన్స్ ఇవ్వాలి. టీచింగ్ ,నాన్ టీచింగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి. ఓయూ అభివృద్ధికి రూ.1000 కోట్ల నిధులు విడుదల చేయాలి. పెండింగ్ లో ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు పూర్తి స్థాయిలో విడుదల చేయాలి. విద్యా సంస్థల్లో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి. ఓయూ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు మెరుగు పరచాలి. సమస్యలు పరిష్కరించాలి. ఓయూ భూములు పరిరక్షించాలి.

ప్రతి రాష్ట్ర బడ్జెట్ లో ఓయూ అభివృద్ధికి రూ.1000 కోట్లు నిధులు కేటాయించి, విడుదల చేయాలి. ఓయూ అటానమస్ ను గౌరవించాలి. క్యాంపస్ డెమోక్రసీని పరిరక్షించాలి. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ల ను సకాలంలో విడుదల చేయాలి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి ఉద్యమకారులకు న్యాయం చేయాలి. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి PDSU ఉస్మానియా యూనివర్సిటీ. డాక్టర్. ఎస్.నాగేశ్వర రావు (రాష్ట్ర అధ్యక్షులు,ఓయూ) ఎన్.సుమంత్ (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) కె.స్వాతి (స్టేట్ గర్ల్స్ కన్వీనర్ & ఓయూ ప్రెసిడెంట్ ) ఏం.వెంకటేష్ (గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు )ఎస్.అంజి (గ్రేటర్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి )ఎస్.కె.రుక్మత్ పాషా (ఓయూ ప్రధాన కార్యదర్శి ).

## 'ఉస్మానియా యూనివర్సిటీ లో ఉనా70 ఏళ్ల బస్తీల సమస్యలు సీఎం దృష్టికి - తార్నాక అభివృద్ధికి రూ.25 కోట్ల బడ్జెట్ డిమాండ్'

❖ డిప్యూటీ మేయర్, శ్రీలత శోభన్ రెడ్డి



**దశ, ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీ సందర్శించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియూసీ రాష్ట్ర అధ్యక్షులు శోభన్ రెడ్డి తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులను యూనివర్సిటీలో ఘనంగా స్వాగతించి వేదికపైకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తార్నాక డివిజన్ ప్రజల తరపున పలు కీలక సమస్యలపై ముఖ్యమంత్రివర్యులకు సమగ్రంగా వివరించి, వాటి పరిష్కారానికి సంబంధించి విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో గత 70 సంవత్సరాలుగా సుమారు తొమ్మిది బస్తీల్లో వేలాది కుటుంబాలు నివసిస్తూ వస్తున్నాయని తెలిపారు. సుమారు 90 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ బస్తీలు, మౌలిక సదుపాయాల లేమి, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం, యూనివర్సిటీ యాజమాన్యం అవసరమైన సౌకర్యాలను నిలిపివేయడం వంటి కారణాల వల్ల తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో, ఆయా బస్తీల ప్రజలకు శాశ్వత పునరావాసం కల్పించే దిశగా ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోనే 20 ఎకరాల భూమిని కేటాయించి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రివర్యులను వినయపూర్వకంగా కోరారు. ఈ ప్రతిపాదన అమలుతో యూనివర్సిటీ యాజమాన్యానికి సుమారు 70 ఎకరాల భూమి స్వేచ్ఛగా లభిస్తుందని, ఇది పరస్పర ప్రయోజనకరమని తెలిపారు. అదేవిధంగా, గత ఎంపీ ఎన్నికల సందర్భంగా మాణికేశ్వర్ నగర్‌లో 50 పడకల ఆస్పత్రి నిర్మాణానికి హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆ హామీ మేరకు ఆస్పత్రి నిర్మాణ ప్రతిపాదనను తక్షణమే మంజూరు చేయాలని కోరారు. తార్నాక డివిజన్ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు, పార్కులు తదితర మౌలిక వసతుల అభివృద్ధి కోసం రూ.25 కోట్ల ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని ముఖ్యమంత్రివర్యులను విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రివర్యులు, ఈ అంశాలపై వెంటనే వైస్ ఛాన్సలర్‌తో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## మొదటి విడత పోలింగ్ కు కట్టుదిట్టమైన భద్రత

❖ రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ



**దశ రాజన్న సిరిసిల్ల జిల్లా :** గ్రామ పంచాయతీ మొదటి విడత పోలింగ్ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు జరుగు మండలాలలో ఎన్నికలు పురస్కరించుకొని బందోబస్త్ కు వచ్చిన పోలీస్ సిబ్బందికి ఆయా పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ జరుగు సమయంలో,ఓట్ల లెక్కింపు సమయంలో పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యలు తీసుకోవాలన్నారు.ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఎన్నికల సమయంలో రూట్ మొబైల్ పోలీస్ అధికారులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ,పోలింగ్ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్తపడాలన్నారు. ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమచారం అందించాలన్నారు. ఎస్పీ వెంట పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చరిత్ర లో నిలిచాడు

❖ చనగాని దయాకర్ టీపీసీసీ జెన్రల్ సెక్రటరీ



**దశ, ఓయూ:** వంద ఏళ్ల ఓయు కు ఎన్నో సమస్యల సుడి గుండాలను పూర్తిగా తొలగించారు. నిధులు లేక బోసిపోయిన ఓయును సిరులు కురిపించారు.. 75 ఏళ్ల నుండి ఎవరికి దక్కని గౌరవం సీఎం రేవంత్ రెడ్డి దక్కింది.'1000 కోట్ల తో కూడిన ఓయు అభివృద్ధి కి దశ దిశను మార్చింది..ఓయు గోడల పైన రేవంత్ రెడ్డి వేస్తున్న అభివృద్ధి శిలపలా కాలు మరో వంద ఏళ్లు అభివృద్ధి భిజం వేశారు ఓయు అంటే పోరాటాలు కాదు సమాజానికి కావలిసిన ఉద్యోగాలు ఇచ్చే యంత్రాలుగా తెలంగాణ ప్రభుత్వం లో భాగం కానుంది.పేద పిల్లల భవిష్యత్ కు బాటలు వేశారు.

## షాహీ ఎక్స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్మికుల నిరసన దీక్ష మూడో రోజు

❖ 17 వందల మంది మహిళా కార్మికులు



**దశ, ఓయూ :** నాచారం షాహీ ఎక్స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ 17 వందల మంది మహిళా కార్మికుల నిరసన దీక్ష మూడో రోజు కొనసాగింది. మాజీ ఉప్పల్ ఉప్పల్ శాసనసభ్యులు NVSS ప్రభాకర్ ప్రభాకర్ మహిళా కార్మికుల మాద్దతుగా వారి మధ్యలోనే వుంటూ యాజమాన్యంతో చర్చలు జర్పినప్పటికి స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం, యాజమాన్యం మహిళా కార్మికులపై అసభ్య పదజాలంతో దూశించడం, యాజమాన్యం చేస్తున్న దౌర్జన్యంలపై కార్మిక కమీషనర్ కి, మరియు జాతీయ మానవహక్కుల కమిషన్, మహిళా కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి, యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్,తిరుపతి సత్యనారాయణ, తెలంగాణ సంపత్, రాజిరెడ్డి, క్రాంతికుమార్,పుప్పాల వెంకటేష్, రవీంద్ర సాగర్,మంజులవాని,కృష్ణారెడ్డి కృష్ణారెడ్డి పాల్గొని కార్మికులకు సంఘీభావం తెలియజేశారు.



# అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం

**దశ, నర్సాపూర్:** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామ శివారులో ఎఫ్ఎస్టీ బృందం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిప్యూటీ తహసీల్దార్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. లింగాపూర్ గ్రామ శివారులో తనిఖీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఒక ఆటోలో 8 కాటన్ల మద్య సీసా బాటిల్లను వారు స్వాధీనం చేసుకున్నారు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతాం అని పోలీస్ అధికారులు తెలిపారు.. ఎన్నికలు జరిగే సందర్భంలో ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఏదైనా కార్యక్రమాలకు పాల్పడితే కార్యక్రమాలు నిర్వహించే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు చెపడుతామని అధికారులుతెలియజేశారు.

# న్యాయమే గెలిచింది...

**మొదటి పేజీ తరువాయి**

తనపై 2011లో 307 అటెంప్ట్ మర్డర్ కేసులో ఇరికించారని, ఆ కేసులో కూడా ఆరోపణ నిజం కాకపోవడంతో 2019లో కేసులు కొట్టివేశారన్నారు. తనను రాజకీయంగా, వ్యాపార రంగంగా ఎదుర్కోలేక రంగారెడ్డి తప్పుడు ఆరోపణలు చేసి చలామణి అవుదామని చూసుకున్నారని ఇకనైనా ఇటువంటి తప్పుడు ఆరోపణలు మానుకోవాలని సూచించారు. తప్పుడు ఆరోపణలతో పబ్బం గడుపుకునే రంగారెడ్డి ఇకనైనా నిజా నిజాలతో ఇతరులను ఇబ్బంది పెట్టకుండా నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. లేటుగా జడ్జిమెంట్



వచ్చినప్పటికీ న్యాయమే గెలిచిందని ఆయన స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో హత్యలు మళ్లీ మొదలయ్యాయి: జగదీశ్ రెడ్డి

**దశ, హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మళ్లీ హత్యల సంస్కృతి మొదలైందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని ఆయన మండిపడ్డారు. సూర్యాపేటలో హత్యకు గురైన మల్లయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.ఆరు నెలల క్రితం కూడా కాంగ్రెస్ పార్టీ అంతర్గత కలహాలతో ఓ హత్య జరిగిందని, పోలీసుల నిర్లక్ష్యంపై తాను అప్పుడే హెచ్చరించానని జగదీశ్ రెడ్డి గుర్తుచేశారు. అయినా వారి వైఖరిలో మార్పు రాకపోవడం వల్లే ఇప్పుడు మరో హత్య జరిగిందని విమర్శించారు. గతంలో ఈ గడ్డపై కాంగ్రెస్ నేతలు హత్యలు చేసేవారని, తాము పదేళ్ల పాలనలో ఆ సంస్కృతిని రూపుమాపితే, కాంగ్రెస్ మళ్లీ దానిని తిరిగి తీసుకొచ్చిందని ఆరోపించారు. హత్యకు గురైన మల్లయ్య కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించేందుకు కేటీఆర్ రావాలనుకున్నారని, అయితే పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఉద్రిక్తతలు పెరగకూడదనే ఉద్దేశంతో ఆయన పర్యటనను వాయిదా వేసుకోవాలని తామే కోరినట్లు తెలిపారు.

# పోరాట తత్వం ఓయూ విద్యార్థులదే

**మొదటి పేజీ తరువాయి**

పేర్కొన్నారు భూములు, ఆస్తులు ఉన్నప్పటికీ చదువు లేకపోతే ఆ వ్యక్తులు, కుటుంబాలు నిజమైన వెనుకబాటులోనే ఉంటారని, అభివృద్ధి దిశగా నడిపించే శక్తి విద్యలోనే ఉందని ముఖ్యమంత్రి అన్నారు.ఉద్యమ కాలంలో ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీల విద్యార్థులు ఆకాంక్షించిన స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల సాధనకు నేటి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

తెలంగాణ సమాజం ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా, వాటిపై పోరాటాలు చేసే తత్వం ఉస్మానియా విద్యార్థులదేనని, చారిత్రకంగా ఉస్మానియా వివిధ ప్రజా ఉద్యమాల పురిటిగడ్డగా నిలిచిందని గుర్తుచేశారు.తెలంగాణ సమాజం ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా, వాటిపై పోరాటాలు చేసే తత్వం ఉస్మానియా విద్యార్థులదేనని, చారిత్రకంగా ఉస్మానియా వివిధ ప్రజా ఉద్యమాల పురిటిగడ్డగా నిలిచిందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి హోదాలో ఏదో మొక్కుబడి ఉపన్యాసాలు చదవడం కాకుండా, మనసులోని మాటలను విద్యార్థులతో పంచుకోవడమే తన అభిమతమని ముఖ్యమంత్రి చెప్పారు.

# తెలంగాణపై చలి పంజా .. గజ గజా

**మొదటి పేజీ తరువాయి**

ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఉత్తర తెలంగాణతో పాటు కొన్ని దక్షిణ తెలంగాణ జిల్లాల్లోనూ చలిగాలుల తీవ్రత అధి కంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్ధిపేట, సంగారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ప్రజలు చలి నుంచి రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి అవసరం ఉందని తెలిపింది. హైదరాబాద్‌లో పెరగనున్న చలి తీవ్రత హైదరాబాద్ నగరంలోనూ చలి తీవ్రత పెరగనుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇక్కడ కనిష్ట ఉష్ణోగ్రతలు 9నుంచి 12 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని అంచనా. హైదరాబాద్ వాసులు కూడా చలిగాలుల ప్రభావం నుంచి తమను



తాము కాపాడుకోవడానికి తగు చర్యలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. ఈ చలి తీవ్రత నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారి పట్ల అదనపు శ్రద్ధ వహించాలని సూచనలు చేశారు. చలి తీవ్రత పెరిగే క్రమంలో ఉదయం వేళల్లో, రాత్రి సమయాల్లో వెచ్చని దుస్తులు ధరించడం, అవసరమైతే తప్ప బయటకు రాకుండా ఉండటం శ్రేయస్కర మని చెబుతున్నారు. పొగమంచు, చలి కారణంగా వాహనదారులు కూడా రహదారులపై జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు హెచ్చరిం చారు.

# అన్నీ సేవలన్నీ గ్రేటర్ నుంచే...

**మొదటి పేజీ తరువాయి**

మరియు మరణ ధృవీకరణపత్రాలు, వాణిజ్య లైసెన్స్‌తో పాటుగా మరిన్ని ఉన్నాయి. ధృవపత్రాలు, అనుమతులు, రసీదులలో జీహెచ్ఎంసీ లోగో ఉంటుంది.27 మున్సిపాలిటీలు రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాలను కలుపుతూఔటర్ రింగ్ రోడ్ లోపల లేదా ఆనుకుని ఉన్నాయి. మున్సిపాలిటీలు కేటాయించిన జీహెచ్ఎంసీ సర్కిల్, జోన్ ద్వారా భవన నిర్మాణ అనుమతులు ప్రాసెస్ అవుతున్నాయి. దరఖాస్తులను బిల్డ్ నౌ ద్వారా ప్రాసెస్ చేస్తున్నారు.గతంలో మున్సిపాలిటీలలో మూడు అంతస్తులు లేదా అంతకంటే తక్కువ నిర్మాణాలకు భవన అనుమతిని సంబంధిత మునిసిపాలిటీ లేదా మున్సిపల్ కార్పొరేషన్ మంజూరు చేసేది. మూడు అంతస్తులకు పైగా నిర్మాణాలకు హెచ్ఎండీఏ అనుమతి ఇచ్చేది.శనివారం నుండి అన్ని భవన నిర్మాణ అనుమతులను జీహెచ్ఎంసీ మంజూరు చేయడం ప్రారంభించింది. ఎత్తైన నిర్మాణాలకు జీహెచ్ఎంసీ సర్కిల్ లేదా జోనల్ కార్యాలయాలు కాకుండా జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం అనుమతి ఇస్తుందిఈ 27 మున్సిపాలిటీలలోని ఇతర సేవలను




కూడా జీహెచ్ఎంసీ చూసుకుంటుంది. ఉదాహరణకు పోచారం మునిసిపాలిటీలో దరఖాస్తు చేసుకున్న జనన ధృవీకరణ పత్రం జీహెచ్ఎంసీ పేరుతో వస్తుంది. 20 మునిసిపాలిటీల మున్సిపల్ కమిషనర్లను సంబంధిత డిప్యూటీ కమిషనర్లుగా నియమించారు. కొత్త డిప్యూటీ కమిషనర్లు కూడా వారి సంబంధితజోనల్ కమిషనర్లకు నివేదిస్తారు.జీహెచ్ఎంసీలో విలీనం అయిన 27 మున్సిపాలిటీల్లో కమిషనర్ల ద్వారా 1000 చదరపు గజాల స్థలం వరకు రెసిడెన్షియల్ భవనానికి నాలుగు ఫ్లోర్లు, కమర్షియల్ బిల్డింగ్‌కు ఐదు ఫ్లోర్లు అనుమతులు జారీ అవుతున్నాయి. ఆపైన కావాలంటే హెచ్ఎండీఏ ద్వారా జారీ చేస్తున్నారు. జీహెచ్ఎంసీలో విలీనం కావడంతో వాటిని సర్కిళ్లుగా మార్చారు. జీహెచ్ఎంసీ పరిధిలో అయితే సర్కిల్ స్థాయిలో నాలుగుఫ్లోర్లు, జోనల్ స్థాయిలో ఐదు ఫ్లోర్లకు మాత్రమే అనుమతి ఇవ్వడానికి అధికారాలు ఉన్నాయి. ఆ పైన నిర్మాణ అనుమతులను ప్రధాన కార్యాలయం స్థాయిలో ఇస్తున్నారు. బిల్డానౌలో అవసరమైన మార్పులు చేశారు.దీంతో నిర్మాణ అనుమతుల దరఖాస్తుల ప్రక్రియ ప్రాసెస్ అందులో ఉంటుంది. అయితే వచ్చే కొన్ని సమస్యలు కూడా త్వరలో పరిష్కారం అవుతాయని అధికారులు చెబుతున్నారు.

### 4,235 పంచాయతీలకు

# మరికాసేపట్లో.. తొలి విడత పోలింగ్

*ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.*

***పోలింగ్ రోజే కౌంటింగ్..***

*తొలి విడతలో 395 గ్రామ పంచాయతీలకు సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 11వ తేదీన పోలింగ్ మధ్యాహ్నంతో ముగియనుంది. పోలింగ్ ముగిసిన వెంటనే, అదే రోజు మధ్యాహ్నం నుండి ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) ప్రక్రియ ప్రారంభమవుతుంది. అనంతరం విజేతల పేర్లను ప్రకటిస్తారు.తొలి విడత పోలింగ్ జరిగే పంచాయతీల్లో పోలింగ్ శాంతియుతంగా జరిగేందుకు పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారు. పోలింగ్ సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు, నేటి సాయంత్రం 6 గంటల నుంచి ఎల్లుండి (గురువారం) సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు బంద్ చేయనున్నారు.*

# తుంగతుర్తిలో కాంగ్రెస్ హత్యా రాజకీయాలను సహించేది లేదు:

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**దశ, హైదరాబాద్:** సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న హత్యా రాజకీయాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నూతనకల్ మండలం లింగంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో బీఆర్ఎస్ కార్యకర్త ఉప్పుల మల్లయ్య ప్రాణాలు కోల్పోవడం పట్ల కేటీఆర్ అయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

"ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలను ఎదుర్కోలేక, భౌతిక దాడులకు దిగడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం. అధికార మదంతో కాంగ్రెస్ గూండాలు సాగిస్తున్న అరాచకాలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదు," అని కేటీఆర్ హెచ్చరించారు. గత రాత్రి లింగంపల్లి గ్రామంలో సుమారు 70 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కర్రలు, రాళ్లతో బీఆర్ఎస్ నాయకులే లక్ష్యంగా విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఉప్పుల మల్లయ్య మృతి చెందగా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్



తో పాటు మరో 15 మంది కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి. కార్యకర్తలకు కేటీఆర్ భరోసా ఈ ఘటన తెలిసిన వెంటనే కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, స్థానిక మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ లతో ఫోన్లో మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. "పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది. ఎవరూ అధైర్య పడవద్దు. మరణించిన కార్యకర్త కుటుంబానికి మరియు గాయపడిన వారికి పార్టీ అన్ని విధాలా అండగా నిలుస్తుంది," అని కేటీఆర్ భరోసా ఇచ్చారు. దాడికి పాల్పడిన వారిపై పోలీసులు వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# పోలింగ్ సిబ్బందికి సౌకర్యాలు కల్పించాలి

**మొదటి పేజీ తరువాయి**

ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఆదేశించారు. బుధవారం కెరమెరి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల పోలింగ్ స్టేషన్లను ఆయన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఏ లోపం కూడా ఉండకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని, పోలింగ్ కేంద్రాలలో వెబ్‌కాస్టింగ్ పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని, ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనంగా పోలింగ్ కేంద్రాల్లో కుర్చీలు, టేబుల్లు, తగిన వెలుతురు, వంటి సౌకర్యాలు సమగ్రంగా ఉండేలా చూడాలని, బ్యాలెట్ పేపర్లను మరోసారి పరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్లు పాటించేలా చర్యలు తీసుకోవాలని, 100 మీటర్ల పరిధిలో అనవసరంగా గుంపులు ఉండకూడదని ఆయన సూచించారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు తప్ప ఇతరులు అక్కడ ఉండరాదని స్పష్టం చేశారు.

పోలింగ్ సిబ్బందికి సరైన సమయానికి టీ, అల్పాహారం, భోజనం అందేలా మండల



పరిషత్ అభివృద్ధి అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలింగ్ అనంతరం కౌంటింగ్ ప్రక్రియ కూడా ప్రశాంత వాతావరణంలో జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అంతకుముందు ఆయన మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించి, పోలింగ్ సిబ్బంది తరలింపు ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. ఎన్నికల నిర్వహణ, కౌంటింగ్, ఉప సర్పంచ్ ఎన్నిక పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, తహసిల్దార్, ఎంపీడీవో, జోనల్ అధికారులు, స్టేజ్ 2 ఆర్ఓలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# వెయ్యి కోట్లతో స్టార్టప్ ఫండ్ ఏర్పాటు

**మొదటి పేజీ తరువాయి**

యూనికార్న్ కంపెనీలుగా రేవంత్ రెడ్డి ఎదగాలన్నారు. 1998 లో స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఇద్దరు మిత్రులు కలిసి కాలిఫోర్నియాలో స్టార్టప్‌గా ప్రారంభించిన ఒక గ్యారేజీయే ఇప్పుడు గూగుల్‌గా అవతరించిందని,ఇదెంతోస్ఫూర్తిదాయకమైన అంశమని, రాష్ట్ర భవిష్యత్తు కోసం ఒక విజన్‌తో ముందుకు సాగుతూ, ప్రపంచానికి తెలంగాణ బ్రాండ్‌ను పరిచయం చేయాలన్న లక్ష్యంతో రెండు రోజుల పాటు తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌పైన గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించామన్నారు. జాతీయ అంతర్జాతీయ కార్పోరేట్ ప్రతినిధుల సమక్షంలో తెలంగాణ రైజింగ్ విజన్‌ను ఆవిష్కరించామని, 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, అలాగే 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తెలంగాణ రాష్ట్రం ఎదగాలని లక్ష్యంగా నిర్ధేశించుకున్నామని రేవంత్ రెడ్డి వివరించారు. పదిహేను ఇరవై ఏళ్ల కిందట ప్రారంభించబడిన అనేక స్టార్టప్‌లు ఇప్పుడు




బిలియన్స్ డాలర్ల కంపెనీలుగా ఎదిగాయని, గూగుల్, ఆపిల్ , అమెజాన్, టెస్లా, మెటా వంటి ఎన్నో ఉదాహరణలు మనముందున్నాయని గుర్తు చేశారు.

గడిచిన 25 సంవత్సరాలుగా సాఫ్ట్‌వేర్ సర్వీసెస్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్‌లో ప్రారంభమైన చాలా స్టార్టప్‌లు పెద్ద పెద్ద కంపెనీలుగా ఎదిగాయని ప్రశంసించారు. "తెలంగాణ రైజింగ్ విజన్‌లో స్టార్టప్‌లకు సంబంధించి మీ ప్రణాళిక ఏమని అడిగినప్పుడు, స్టార్టప్‌లను నేను ఫుట్‌బాల్ క్రీడతో పోల్చుతా, ఎందుకంటే నేను ఫుట్ బాల్ ఆడుతాను, ఫుట్‌బాల్‌లో సమిష్టి కృషి అవసరం, పట్టుదలతో సాధన చేయాలి. టీమ్ వర్క్‌తో పనిచేయాలి. చివరగా విజయం సాధించడం చాలా ముఖ్యం. స్టార్టప్‌లు కూడా అదే విధంగా పనిచేయాలి. హైదరాబాద్ ప్రస్తుతం వస్తు ఉత్పత్తి ఆధారిత స్టార్టప్‌లు, ఇన్నోవేటివ్ స్టార్టప్‌లు, ఐపీ ఇంటెన్సివ్ స్టార్టప్‌లపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్ కేవలం స్టార్టప్స్ మాత్రమే కాకుండా యునికార్న్ కంపెనీల హబ్‌గా ఎదగాలన్నది నా ఆకాంక్ష. హైదరాబాద్ నుంచి కనీసం 100 స్టార్టప్‌లు యూనికార్న్స్ కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నాం అంటే కనీసం 1 బిలియన్ డాలర్ల విలువ కలిగిన కంపెనీలు ఎదగాలి. అలాగే 2034 నాటికి వాటిల్లో కనీసం 10 సూపర్ యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలి. రాష్ట్రంలో అందుకోసం అవసరమైన ఒక మంచి వాతావరణం ఏర్పాటు చేస్తాం." అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

స్టార్టప్‌లకు అవసరమైన సహకారం అందించడానికి తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ కలిసి నిచేయబోతున్నాయని స్పష్టం చేశారు. స్టార్టప్ కోసం ప్రభుత్వం వెయ్యి కోట్లతో స్టార్టప్ నిధిని ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఆ నిధిని వినియోగించుకుని తద్వారా భవిష్యత్తులో స్టార్టప్‌లు గూగుల్ స్థాయిలో లేదా కనీసం 1 బిలియన్ డాలర్ల కంపెనీగా ఎదగాలని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

Printed and Published by B. Kalpana on behalf of Kalpana Publications.
Printed & Published at Flat No. 101, Sri Heights Apartment, Shilpi Colony, Pasumamula Road, Pedda Amberpet, Rangareddy- 50105. Editor: B. KALPANA, RNI Reg No. TGTEL/25/A4195.